# తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో వేగంగా అడుగులు

❑ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రసంగం



హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి- పదహారవ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, డా. అరవింద్ పనగారియా జీ, కమిషన్ విశిష్ట సభ్యులు-అజయ్ నారాయణ్ ఝా, శ్రీమతి. అన్నీ జార్జ్ మాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్-తెలంగాణ ప్రభుత్వం ప్రజల తరపున నేను మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. డాక్టర్ పనగరియా, మీ విశిష్ట విద్యా జీవితం నీతి ఆయోగ్ మొదటి వైస్-చైర్మన్‌గా మీ నాయకత్వం భారతదేశ పని విధానము రూపొందించడంలో గొప్పగా దోహదపడింది. మీ పదవీకాలం సహకార సమాఖ్య వాదాన్ని పెంపొందించింది జాతీయ విధానంలో రాష్ట్రాలకు బలమైన స్వరాన్ని అందించింది. అజయ్ నారాయణ్ ఝా మూడు వరుస ఫైనాన్స్ కమిషన్లతో లోతైన అనుభవం ఆర్థిక పరిపాలనలో అతని అద్భుతమైన కెరీర్, అమూల్యమైన అంతర్ దృష్టి మూలం అని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. శ్రీమతి అన్నీ జార్జ్ మాథ్యూ, పబ్లిక్ ఫైనాన్స్‌లో 3 దశాబ్దాల అనుభవంతో, యూనియన్-స్టేట్ ఆర్థిక సంబంధాలపై లోతైన



అవగాహనను తెచ్చారు. డా. మనోజ్ పాండా మరియు డా. సౌమ్య కాంతి ఘోష్, ఆర్థిక పరిశోధన మరియు విధాన రూపకల్పనలో మీ సహకారం ఈ కమిషన్‌కు గొప్ప బలాన్ని చేకూర్చింది. మన రాష్ట్ర నిర్దిష్ట డిమాండ్లను సమర్పించే ముందు, నేను అన్ని రాష్ట్రాలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సమస్యను లేవనెత్తాలనుకుంటున్నాను, అవి కేంద్ర ప్రాయోజిత పథకాలు నిర్దిష్ట సందర్భాలలో సి ఎస్ ఎస్ కోసం ఒక సందర్భం ఉండవచ్చని మేము విశ్వసిస్తున్నప్పటికీ, రాష్ట్ర జాబితాకు చెందిన రంగాలలో పెరుగుతున్న భారీ వ్యయాలతో సి ఎస్ ఎస్ విస్తరణ మా అసలు బాధ్యతలను నిర్వర్తించడానికి మా సౌలభ్యాన్ని పరిమితం చేస్తుంది. ఇంకా, వాటి స్వభావం ప్రకారం, ఈ పథకాలు ఒకేరకమైన మార్గదర్శకాలను కలిగి ఉంటాయి. కేంద్ర పథకాలను యాక్సెస్ చేయడానికి రాష్ట్రాలపై తరచుగా కఠినమైన షరతులు విధించబడతాయి, ఇది అట్టడుగు స్థాయిలో పంపిణీ చేయడానికి రాష్ట్రాల సామర్థ్యాలను పరిమితం చేస్తుంది. రాష్ట్రాలు తమ నిర్దిష్ట అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా సి ఎస్ ఎస్ కార్యక్రమాలను రూపొందించడానికి అవసరమైన స్వయంప్రతిపత్తిని అందించాలని మేము ఆర్థిక సంఘాన్ని గౌరవపూర్వకంగా కోరుతున్నాము. తెలంగాణ కీలక దశలో ఉంది. రాష్ట్రం ఆర్థికాభివృద్ధిలో వేగంగా అడుగులు వేస్తున్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మేము ప్రస్తుతం ?6.85 లక్షల కోట్లకు పైగా రుణ భారంతో సతమతమవుతున్నాము. ఇది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పెట్టుబడుల ఫలితంగా ఉంది, అయితే మా వనరులలో ఎక్కువ భాగం ఇప్పుడు రుణ సేవల వైపు మళ్లించబడుతోంది. ఈ రుణాన్ని పునర్నిర్మించడంలో లేదా మరింత అభివృద్ధి కోసం వనరులను ఖాళీ చేయడంలో సహాయపడేందుకు అదనపు సహాయాన్ని అందించడంలో ఆర్థిక సంఘం మద్దతును మేము అభ్యర్థిస్తున్నాము. అదనంగా, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41% నుండి 50%కి పెంచాలని మేము ప్రతిపాదిస్తున్నాము. సంవత్సరాలుగా, రాష్ట్రాలతో పంచుకోని సెస్‌లు సర్‌ఛార్జ్‌లు పెరిగాయి, మొత్తం స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాలు తక్కువ వాటాను కలిగి ఉన్నాయి. వర్టికల్ డెవల్యూషన్‌ను పెంచడం వల్ల రాష్ట్రాలు సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాల అంతరాలను పరిష్కరించడానికి స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి అవసరమైన ఆర్థిక స్థలాన్ని ఇస్తుంది. ఇది కేవలం తెలంగాణకు మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన డిమాండ్, ఇది మరింత



సహకార సమాఖ్య నిర్మాణాన్ని నిర్ధారిస్తుంది, ఇది మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అని కూడా నేను నొక్కి చెప్పాలనుకుంటున్నాను. చారిత్రక కారణాల వల్ల అసమాన వృద్ధి ఉంది. తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ, సంపద ఆదాయ పంపిణీలో పెద్ద అంతరం ఉంది. ఇలాంటి అసమానతల కారణంగానే ఈ ప్రాంతం గతంలో రాష్ట్ర సాధన ఉద్యమాలను చవిచూసింది. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా అసమానతలను పరిష్కరించే విషయంలో పురోగతి నెమ్మదిగా ఉంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, రాష్ట్రం మౌలిక సదుపాయాలపై సంక్షేమంపై గణనీయమైన డబ్బును ఖర్చు చేయవలసి ఉంటుంది. తలసరి ఆదాయం కారణంగా తెలంగాణ వంటి రాష్ట్రానికి వికేంద్రీకరణను తగ్గించే ఫార్ములాను అవలంబిస్తే, అసమానతల తగ్గింపునకు చర్యలు తీసుకోవడంలో అది రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ దృష్ట్యా, సమాంతర విభజనను నిర్ణయించడంలో తలసరి ఆదాయాన్ని ప్రాథమిక సూచికగా



ఉపయోగించడాన్ని పునఃపరిశీలించాలని మేము ఫైనాన్స్ కమిషన్‌ను గట్టిగా కోరుతున్నాము. కేవలం తలసరి ఆదాయంతో శ్రేయస్సును కొలవడం వల్ల రాష్ట్రంలో ఉన్న అసమానతలను పరిష్కరించడానికి అవసరమైన వనరులను తెలంగాణ తిరస్కరించవచ్చు. ఆదాయ దూరానికి వెయిటేజీని భారీగా తగ్గించాలని మేము ప్రతిపాదిస్తున్నాము. దాని స్థానంలో, టి ఎస్ టి పి కంట్రిబ్యూషన్‌కి కనీసం 50% వెయిటేజీని జోడించడానికి సమాంతర విభజన సూత్రాన్ని సవరించాలని మేము సూచిస్తున్నాము. దేశం యొక్క డిజిపికి సహకారంపై దృష్టి కేంద్రీకరించడం విలువ సృష్టికి ఉత్ప్రేరకంగా రాష్ట్రాలను నేరుగా ప్రోత్సహిస్తుంది. జి ఎస్ డి పిపై అధిక ఉత్పాదకతను మెరుగుపరచడం, పెట్టుబడులను ఆకర్షించడం ఉద్యోగాలను సృష్టించడం, అంతిమంగా జాతీయ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే సంస్కరణలను అనుసరించడానికి రాష్ట్రాలను ప్రోత్సహిస్తుంది. ఈ విధానం రాష్ట్రాలను మరింత పోటీగా మార్చడమే కాకుండా ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో సహాయపడుతుంది, అంతటా మరింత సమతుల్య వృద్ధిని ప్రోత్సహిస్తుంది.


నవభూమి
హైదరాబాద్
11 సెప్టెంబర్,2024 బుధవారం|పేజీలు:16
www.epaper.navabhoomi.in


# బీఆర్ఎస్ చేస్తే ఒప్పు... ఇతర పార్టీలు చేస్తే తప్పా

❑ కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకున్నారు?
❑ పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలే వెంటాడుతున్నాయి
❑ గతంలో పీఏసీ చైర్మన్ కాంగ్రెస్‌కు ఎందుకు ఇవ్వలేదు?
❑ భవిష్యత్తులో జరిగే ఎలాంటి పరిణామాలకైనా సిద్ధం
❑ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ సవాల్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 10:** బీఆర్ఎస్ పార్టీ చేస్తే ఒప్పు కాంగ్రెస్ పార్టీ చేస్తే తప్పు ఎలా అవుతుందని శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా ఎన్నికైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలే ఇప్పుడు వెంటాడుతున్నాయని, సహచర ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారని నిలదీశారు. భవిష్యత్తులో జరిగే ఎలాంటి పరిణామాలకైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గాంధీ ఛాలెంజ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన విమర్శలను ఎమ్మెల్యే గాంధీ తిప్పి కొట్టారు. గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకొని మంత్రి పదవులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని ప్రతిపక్ష హోదా లేదనే నేపంతో పిఏసి చైర్మన్ పదవిని ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని బీఆర్ఎస్ ఆరోపించడం విడ్డూరంగా ఉందని, గతంలో ఈ పదవి ఎవరికి ఇచ్చారో గుర్తు చేసుకుంటే అర్థం అవుతుందని చురకలు అంటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరికాదని, తనను విమర్శించే వారితో చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే గాంధీ సవాల్ చేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని, తాను పార్టీ మారలేదని వివరించారు. నేను సీఎంను కలిసినప్పుడు దేవుడి కండువా కప్పారని, తాను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోలేదని, హస్తం గుర్తు ఉన్న కండువా కప్పుకున్నానా అంటూ ఎదురు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగానే శాసనసభ స్పీకర్ కు పిఏసి చైర్మన్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నానని చెప్పారు. తనకు అవకాశం కల్పించినందుకు స్పీకర్, ముఖ్యమంత్రి, శాసనసభ వ్యవహారాల మంత్రికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, నూతన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ధన్యవాదాలు తెలిపారు.

# చరిత్ర సృష్టించబోతున్న సీఎం రేవంత్ సొంతూరు



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి చరిత్ర సృష్టించబోతోంది. రాష్ట్రంలోనే తొలి గ్రామంగా రికార్డ్ నెలకొల్పేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే అధికారులు సర్వే కూడా చేపట్టారు.

కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్‌గా కొండారెడ్డిపల్లిని మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించా రు. రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్‌గా కొండారెడ్డిపల్లిని మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించా రు.టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. మంగళవారం రోజున కొండారెడ్డిపల్లిలో పర్యటించారు.టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. మంగళవారం రోజున కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. కొండారెడ్డిపల్లిలో సుమారు 499 గృహ వినియోగదారులు, 66 కమర్షియల్ కస్టమర్లతో పాటు 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తంగా 1451 విద్యుత్ వినియోగదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

గ్రామస్తులు, రైతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి.. ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు వివరించారు.

## జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి



పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చ కార్యవర్గ సభ్యులుగా పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రాన్ని జిన్నారం మండల సోలక్ పల్లి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, గుమ్మడిదల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- వివేకానంద స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన సన్మానం ఉపాధ్యాయులకు సన్మానం చేసారు.గుమ్మడిదల మండలంలో ఐదుగురికి ఉత్తమ ఉపాధ్యాయులు రాగా బొంతపల్లి పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు పొందిన సందర్భంగా వివేకానంద స్వచ్ఛంద సేవ సమితి ఆధ్వర్యంలో అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేసారు.వివేకానంద స్వచ్ఛంద సేవ సమితి అధ్యక్షులు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి శాలువాతో సత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో బొంతపల్లి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## 6వ వార్డులో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన



పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు.బొల్లారం మున్సిపల్ పరిధిలో 6వ వార్డు కెబిఆర్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. సుమారు 30 లక్షల రూపాయల మున్సిపాలిటీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ నిర్మల రెడ్డి, ఎఈ కిష్టయ్య,ప్రశాంత్,కాంట్రాక్టర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

- నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ
- ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది : నీలం మధు ముదిరాజ్
- అతిత్వరలో రాహుల్ గాంధీ చెప్పినట్టు రాష్ట్రంలో బీసీ కులగణన





పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి -చిట్కుల్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్తిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్ఠించామని ఆయన గుర్తు చేశారు.అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని తాను సైతం ముందుకు వెళ్తున్నానని తెలిపారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆదారభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణ రెడ్డి,పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ,మురళీ,వెంకటేశ్, సత్యా నారాయణ,బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘనమైన నివాళి

- తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మకు విప్లవ జోహార్లు
- ఐలమ్మ ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడాలి



పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- బీరంగూడలోని ఐలమ్మ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ అని సిపిఎం పార్టీ నాయకులు నర్సింహారెడ్డి అన్నారు.మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న ఆమె విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి మాది, పంట మాది మధ్యలో దొర ఏంది, దొర పెత్తనం ఏందని పెత్తందారులను నిలదీసిన ఎర్రజెండ ముద్దుబిడ్డ చిట్యాల ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక భూమిక నిర్వహించిన వీర వనిత రజాకార్లను తరిమి కొట్టిన నిప్పు కనక ఐలమ్మ అన్నారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీశాలిఅన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా దోపిడి విధానం మారింది కానీ, దోపిడి పోలేదని అన్నారు. పెట్టుబడిదారులు, బడాబూర్జువాలు ఏకమై దేశ సంపదను కొల్లగొడుతున్నారని, పాలకులు వారికి వంత పాడుతూ ప్రజలను నట్టేట ముంచుతున్నారని అన్నారు. కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్యన చిచ్చు పెట్టి స్వేచ్ఛగా కష్టజీవులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం, కష్టజీవుల హక్కుల కోసం, సమ సమాజ స్థాపన కోసం, బూర్జువా, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జార్జ్ శ్రీనివాస్ రెడ్డి, జిలాని, రాములు,గఫార్,మూర్తి, మహిళా సంఘం నాయకురాలు సునీత,లలిత,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం: సీపీఎం

ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 10: పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కామంచికల్లు, పోలేపల్లి, గోళ్ళ పాడు గ్రామాల్లో సీపీఎం గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. పార్టీ నిర్మాణ పద్ధతులను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా కామంచికల్లు సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గోళ్ళపాడు శాఖ కార్యదర్శిగా కొండం కరుణాకర్, పోలేపల్లి శాఖ కార్యదర్శిగా దుండిగల రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల ఇన్చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి, నాయకులు పొన్నెకంటి సంగయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, చామకూరి రత్నం, రాంబాబు, వెంకటయ్య, చెరుకూరి రామకృష్ణ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## మల్సూర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి** సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, మాజీ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబిసి కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి ఆత్మీయ సోదర సమానులు బూర మల్సూర్ గౌడ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, మాటలో పౌరుషం, నడకలో రాజసం గుణంలో కర్ణుడు పోరాటంలో వెనుతిరగని వీరుడు ఢీ అంటే ఢీ అనే వ్యక్తిత్వం కష్టం చూస్తే కరిగిపోయే మనస్తత్వం, నా అనుకున్న వల్ల కోసం వెన్ను చూపని ధీరుడు నమ్మిన వాళ్లకు దేవుడు నాయకుడంటే ప్రజలతో ఉంటూ,ప్రజల కష్టకాలంలో తోడుంటూ, ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజల జీవితాలలో వెలుగును నింపేవారే నిజమైన నాయకుడు సరిలేరు నీకెవ్వరు, భారతీయ జనతా పార్టీ ఆణిముత్యం లిసూర్యాపేట జిల్లా ముద్దుబిడ్డ బూర మల్సూర్ గౌడ్ అన్న కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ తెలియజేశారు.

## ఘనంగా అన్నదానం



**మేడ్చల్ - నవభూమి:** మేడ్చల్ మున్సిపాలిటీ 3వ వార్డులోని రాఘవేంద్రనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది తరలివచ్చి, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుడి పూజల్లో భక్తి, శ్రద్ధలతో పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి: కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని ఎస్సీ కాలనీ జై భీమ్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమెటీ జీతయ్య,ఎ. బల్ రెడ్డి, కమెటీ కృష్ణ, కర్రే రాజేందర్, అగమ్ శంకర్, శివోలె బాలేష్, ఎమ్ .పెంటయ్య, కృష్ణ, కర్రే నవీన్, గొంగుల నవీన్, కె .మల్లేష్, కె .జితేందర్, కె .శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సలహాదారు, మంత్రికి సత్కారం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- పీఏసీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 10:** శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన పిఏసి చైర్మన్ గాంధీకి చీఫ్ మినిస్టర్ అడ్వైజర్ నరేందర్ రెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎమ్మెల్యే గాంధీ కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్యే గాంధీ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఏసి) చైర్మన్ గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని మంత్రి పొంగులేటి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎం.రఘునాథ్ యాదవ్, పృథ్వీ గాంధీ, తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి అనుసరణీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు అనుసరణీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపైన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగినసాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రజక సంఘం అధ్యక్షులు మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం

**హైదరాబాద్ , సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** దేశ రక్షణకు సరిహద్దుల్లో శత్రుమూకలతో పోరాడుతూ సైనికులు ప్రాణాలు అర్పిస్తుంటే, దేశ సహజవనరులైన అడవుల సంరక్షణకై పోరాటం చేస్తూ అటవీ ఉద్యోగులు ప్రాణాలు అర్పిస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం (సెప్టెంబర్ 11) సందర్భంగా అడవుల సంరక్షణకై ప్రాణాలు అర్పించిన అమరవీరులు త్యాగాలను స్మరించుకుంటూ, అటవీ సంపద సంరక్షణకు, వన్యప్రాణుల పరిరక్షణకు అటవీ ఉద్యోగులు చేస్తున్న కృషిని మంత్రి కొండా సురేఖ ప్రశంసించారు. "మనిషి జీవితం అడవుల నుంచే ఆరంభమయ్యింది. మానవ పరిణామక్రమానికి అడవులు సాక్షిభూతంగా నిలిచాయి. మనిషి ఆదిమ మానవుడి నుండి ఆధునిక మానవుడిగా రూపాంతరం చెందే క్రమంలో అడవులే ఆలవాలమయ్యాయి. తల్లిగా చేరదీసిన అడవులతో మనిషికి ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది. ఆ అనుబంధమే పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించేలా వారిని ప్రోత్సహించింది" అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రకృతి ప్రేమికులు అడవుల సంరక్షణకు తమ ప్రాణాలను అర్పించిన సంఘటనలెన్నో చరిత్రలో నమోదయ్యాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. భారతదేశ చరిత్రలో 18వ శతాబ్దం ఆరంభంలో ఖెజార్లి గ్రామంలో చెట్ల నరికివేతను నిరసిస్తూ, జోధ్ పూర్ రాజుకు వ్యతిరేకంగా బిష్ణోయి తెగకు చెందిన వ్యక్తుల తిరుగుబాటుతో మొదలైన ఉద్యమం తర్వాత కాలంలో సైలెంట్ వ్యాలీ ఉద్యమం, అప్పికో ఉద్యమం, జంగిల్ బచావో ఆందోళన్, చిప్కో ఉద్యమం వంటి అటవీ సంరక్షణ ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. నేటికీ ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులు అటవీ సంపద రక్షణకు, అడవుల పునరుద్ధరణకు గొప్ప సంకల్పంతో పోరాడుతున్నారని మంత్రి సురేఖ కీర్తించారు. మానవ మనుగడకు అడవుల ప్రాధాన్యతను గుర్తించిన వ్యవస్థలు అడవులను ప్రభుత్వపరంగా కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తించడంతోనే అటవీశాఖకు బీజం పడిందని మంత్రి తెలిపారు. అడవుల సంరక్షణలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అటవీశాఖ ఉద్యోగులు, సిబ్బంది తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా 22 మంది అటవీశాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు. అడవుల సంరక్షణ కోసం వారు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని మంత్రి సురేఖ తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా కార్యాచరణ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సఫలమైందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం ద్వారా రాష్ట్ర అటవీ సంపదను 24 శాతం నుంచి 33 శాతానికి పెంచే మహా యజ్ఞంలో భాగస్వాములైన అటవీ ఉద్యోగులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్రాన్ని బృందావనంగా మార్చే దిశగా కార్యదక్షతతో పనిచేయాలని ఆకాంక్షించారు. పచ్చదనం పరిరక్షణకు, వన్యప్రాణుల సంరక్షణకు అటవీ అమరవీరుల ప్రేరణతో ఉద్యమించాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అటవీ శాఖను బలోపేతం చేసే దిశగా అవసరమైన ఉద్యోగులు, సిబ్బంది నియామకం పై కసరత్తు చేస్తున్నదని మంత్రి తెలిపారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా, అడవుల నరికివేతకు అడ్డుకునే దిశగా పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అటవీశాఖను సర్వసన్నద్ధం చేసే దిశగా అటవీశాఖ కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలి

### అవధాని గరికపాటి నర్సింహారావు

### జేఎన్టీయూ యూనివర్సిటీలో జరిగిన పూజల్లో పాల్గొన్న అవధాని గరికపాటి నర్సింహారావు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులు తమ చదువు తో పాటు అధ్యాత్మిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అవధాని గరికపాటి నరసింహారావు అన్నారు. మంగళ వారం జేఎన్టీయూ యూనివర్సిటీ లో సోమవారం రాత్రి అవధాని గరికపాటి నర్సింహా రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీ విద్యార్థులు హాజరై ఆసక్తికరంగా విన్నారు. మన సంప్రదాయం పట్ల గౌరవం కలిగి ఉంటే దేశం బాగుపడుతుందని, వినాయకుడు తన తల్లి దండ్రుల పట్ల ఎలా ఉన్నాడన్న విషయాలను అక్కడున్న విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దాదాపు రెండు న్నరగంటల పాటు ప్రవచనాలను శ్రద్ధతో విన్నారు. విద్యార్థుల్లో ఉన్న భక్తి భావనల పట్ల ఆసక్తి కలగడం గొప్ప మార్పు కు సంకేతం ఆయన అన్నారు. అనంతరం జేఎన్టీయూ కాలేజీ ఆవరణలో విద్యార్థినిల చేత ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీలో పాల్గొన్న వారికి నిర్వాహకులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆర్గనైజర్స్ చందన, స్పందన, సంఘం సిరి ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు చంద్రశేఖర్, అనిష్, రాహుల్, శివకృష్ణ , పవన్, అరవింద్, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి పూజలు చేసిన డివిజన్ బిజెపి అధ్యక్షుడు డి నర్సింగరావు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్, శాంతినగర్ లో టీం చతుర్భుజ వినాయక భక్త బృందం అధ్యక్షుడు ఎం అజయ్ ముదిరాజ్ బీజేవైఎం నాయకుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు లలిత, మాధవి, స్థానికులు ప్రభాకర్ గౌడ్, అల్లం మహేష్, వెంకట్ పాల్గొన్నారు



# టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన పఠాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు







**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** నూతనంగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ని పఠాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిసారు. ఈ సందర్భంగా పఠాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ పూల బొకే ఇచ్చి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు బొల్లారం మున్సిపల్ కార్మిక నాయకులు పి.లక్ష్మా రెడ్డి,యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి పార్టీ నాయకులతో మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బొల్లారం మున్సిపల్**

నూతనంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా నియమతులైన మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదగా పూర్వకంగా కలిసిన బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, పదవ వార్డు కౌన్సిలర్ నరసింహ రాజు, నాయకులు రాజగోపాల్, రవీందర్ రెడ్డి,రాములు, బషీర్ పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

**గుమ్మడిదల**

టీపీసీసీ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన గుమ్మడిదల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ సి. నరేందర్ రెడ్డి,బొంతపల్లి విరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎం. ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రోడ్డు మీద వాహనాలు పార్కింగ్ చేసే వారిపై చర్య తీసుకుంటామ్

■ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల బస్ డిపో ఎస్.ఆర్. నాయక్ నగర్ మెయిన్ రోడ్ మీద వాహనాలు ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నందువల్ల కాలనీ వాసులకు చాలా సార్లు ఎక్సిడెండ్స్, చైన్ స్నాచింగ్స్ సెల్ ఫోన్ స్నాచింగ్స్ జరుగుతూ ఇబ్బంది పడుతున్నవిషయం భారాస. నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ , పీవీ భాస్కర్ రెడ్డి ఎస్ఆర్ నాయక్ నగర్ వైస్ ప్రెసిడెంట్ గాలి హరి బాబు , ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణచంద్రగుప్త కాలనీవాసులు కూరపాటి ప్రభాకర్ పి. రాజారెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి దుర్గారావు కిషోర్ శ్రీనివాస్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఏసీపీ శ్రీనివాస్‌తో మాట్లాడగా ఏసీపీ ట్రాఫిక్ సి.ఐ సిబ్బందితో సహా స్వయంగా సంఘటనా స్థలానికి జీడిమెట్ల డిపో దగ్గరికి వచ్చి సంబందింత కంపెనీల వారికి రేపటి నుండి రోడ్ మీద వాహనాలు పార్కింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అలాగే అవసరమైతే కోర్టు కూడా పంపిస్తానని మీ నిర్లక్ష్యం వల్ల ఎంతోమందికి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సిఐ శ్రీనివాస్ హెచ్చరించటం జరిగినది. ఈ సందర్భంగా గుబ్బల లక్ష్మీనారాయణ పివిభాస్కర్ రెడ్డి గాలి హరిబాబు , కూరపాటి ప్రభాకర్ , , రాజి రెడ్డి బొలిశెట్టి దుర్గారావు, కిషోర్ ఎంతో బిజీగా ఉన్నా సమయం వెచ్చించి సంఘటన స్థలానికి వచ్చినందుకు ఏసీపీ శ్రీనివాస్‌కి సిఐ శ్రీనివాసులుకి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి





**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతోజరుపుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ డివిజన్ పరిధిలో 191ఎన్టీఆర్ నగర్ వీరుయ్య త్రి గల్లీ లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని పూజలు చేపట్టి అన్నదాన కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, వీరయ్య,మల్లేష్, పవన్, నర్సింహా, శ్రీను, బేతపూడి రాజు, నాగ రాజు, చారీ, ప్రవీణ్, మల్లికార్జున్, హరిబాబు,కోటేష్, రంపర్వేష్, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పఠాన్ చెరులో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా రథసారధి శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ ప్రబారి ఇంచార్జ్ భాశ్వ లక్ష్మి నర్సయ్యా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరు రాజశేఖర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు నర్సింగరావు, రాష్ట్ర జిల్లా నాయకులు, అసెంబ్లీ పార్లమెంట్ కన్వీనర్లు, కో - కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు ,బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** సచివాలయంలో టీజీఎస్ ఆర్టీసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష,హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు.

# చిట్యాల ఐలమ్మ పోరాటచరిత్ర ప్రజలు తెలుకోవాలి

## ■ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** జనగామ జిల్లా పాలకుర్తి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జగతగిరిగుట్ట ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ పండించిన పంటను విసునూర్ రామచంద్రారెడ్డి దళాలు స్వాధీనం చేసుకోవడానికి వచ్చినప్పుడు వారికి ఎదురుతిరిగి తన పంటను దక్కించుకుని విసునూర్ దొరకు ఎదురునిలిచిందని,దాన్ని తెలుసుకొని మళ్ళీ పెద్దఎత్తున సైన్యం వస్తే ఐలమ్మ గారికి మద్దతుగా భీంరెడ్డి దళం వచ్చి నిలబడితే సైన్యం పారిపోయిందని ఇలా బాంచెన్ కాల్మొక్త అన్న పరిస్థితి నుండి పోరాటం చేసే స్థితికి తీసుకువచ్చిన చరిత్ర ఐలమ్మ గారికి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందన్నారు. కానీ నేడు బీజేపీ,ఆర్ఎస్ఎస్ నాయకులు ఈ పోరాటాన్నీ హిందు,ముస్లింల మధ్య జరిగిన ఘర్షణ గా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనని,సాయుధ పోరాటాన్ని అవమాన పర్చడమేనని తెలంగాణ ప్రజలు మన చారిత్రను అవమాన పరుస్తున్న పార్టీల వైపు వెళ్లకుండా నిజం తెలుసుకొని అలాంటి పార్టీలను రాష్ట్రం నుండి పంపించాలని



కోరారు. ఐలమ్మను ఒక్క కులానికి మాత్రమే పరిమితం చెయ్యకుండా మొత్తం సమాజానికి చెందిన వారిగానే ప్రచారం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మునిసిపల్ అధ్యక్షుడు రాము, సీపీఐ నాయకులు సహదేవరెడ్డి, బాబు, సమేల్, రవి, నర్సింహ,నగేష్ చారి, ఇమామ్, యాదగిరి, నారాయణ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం

## ■ జెబి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ రెడ్డి

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడ తక్కువ ధరకు భూమి దొరుకుతుంది అని చెప్పుకోవాలంటే కేవలం ఒక జేబీ ఇన్ఫ్రా మాత్రమే అని జె బి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ రెడ్డి అన్నారు ఎక్కడ పెట్టుబడి పెడితే ఆ సొమ్ము మంచి రిటర్న్ వస్తాయని ప్రజలు ఆలోచిస్తున్నారు అని అన్నారు హైదరాబాద్ నగరంలో సొంతింటి కలనుసాకారం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు అద్దె ఇంట్లో ఉండలేక అవస్థలు పడలేక కాస్త అప్పు చేసైనా ప్రాపర్టీని కొనేందుకు కొనుగోలుదారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇళ్లు లేదా ఇంటి స్థలం కొనుగోలు చేయడం మంచిదని అన్నారు దీంతో హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడ తక్కువ ధరకు భూమి దొరుకుతుంది ఎక్కడ పెట్టుబడి పెడితే ఆ సొమ్ము మంచి రిటర్న్ వస్తాయని ప్రజలు ఆలోచిస్తున్నారు అంతే కాకుండా భవిష్యత్తుకు మంచి భరోసా ఉండేది ఏదైనా ఉన్నదంటే అది జెబి ఇన్ఫ్రా మాత్రమే అన్నారు ఔటర్ రింగ్ రోడ్డు వరకు రియల్ ఎస్టేట్ డెవలప్ అయింది ఔటర్‌కు సమీపంలో అనేక రెసిడెన్షియల్, కమర్షియల్ సముదాయాలు డెవలపయ్యాయి ఆయా ప్రాంతాల్లో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న



భూముల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి ఇటీవల కాలంలో తెలంగాణ సర్కార్ దీంతో హైదరాబాద్‌లో చక్కని మౌలిక వసతులు ఉన్న ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి జేబీ ఇన్ఫ్రా వారి గుడ్ ఆప్షన్ ఇస్తుందని అన్నారు హైదరాబాద్‌కు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశముందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు ప్రస్తుతం ఈ ప్రాంతంలో ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో ఉండటంతో ఎక్కువమంది కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు

# బాడీ బిల్డర్స్ పోటీలో విజేతలకు బహుమతులు







**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** బాడీ బిల్డర్స్ పోటీలో విజేతలకు బహుమతులు, మెమొంటోలను ప్రదానం చేస్తున్న ఎంపీ ఎం. అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠాగోపాల్ తదితరులు రాష్ట్రంలో బాడీ బిల్డర్లను ప్రోత్సహించేందుకు కృతనిశ్చయంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి పలువురు ప్రజాప్రతినిధులు ము బాడీ బిల్డర్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వపరంగా తగిన సహకారం అందించేందుకు సీఎ రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్కుమార్యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల చైర్మన్ పయ్యూమ్ ఖురేషీ మ మాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాలు పేర్కొన్నారు. తెలంగాణ ఆమెచ్యూర్ బాడీ బిల్డర్ అండ్ ఫిటెనెస్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆల్ ఆహద్ ఎండీ అండ్ చైర్మన్ సయ్యద్ హాకీం హుస్సేన్ సౌజన్యంతో సయ్యద్ హాకీం హుస్సేన్ క్లాసిక్ 2024 పేరిట 38వ మిస్టర్ అండ్ మిసెస్ సౌత్ ఇండియా సెలెక్షన్స్ ట్రయల్ ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీలు మంగళవారం ముషీరాబాద్ లోని ఆయేషా ఫంక్షన్ హాల్లో జరిగాయి. ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 200 మంది బాడీ బిల్డర్స్ పాల్గొన్నారు. ఈ పోటీలు 70 కేజీ, 75 కేజీ, 80 కేజీ, 85 కేజీ, 90 కేజీ, 95 కేజీల క్యాటగిరీలు, మాస్టర్స్ 40, 50 సంవత్సరాల పై బడిన విభాగాలలో, మెన్ ఫిజిక్ బిలో 173 సెంటీమీటర్లు, 173 పై సెంటీమీటర్ల విభాగం, దివ్యాంగుల విభాగం, ఉమెన్స్ విభాగాలతో మొత్తం 15 క్యాటగిరీలలో ఈ బాడీ బిల్డర్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి 15 క్యాటగిరీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేసి అన్ని విభాగాలలో ప్రథమ బహుమతి రూ.5 వేల నగదు, ద్వితీయ బహుమతికి రూ.3 వేల నగదు, తృతీయ బహుమతికి రూ.2 వేల నగదుతోపాటు మెడల్ సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్యఅతిథుల గా హాజరైన ఎం. అనిల్ కుమార్యాదవ్, దానం నాగేందర్. పయ్యూమ్ ఖురేషీ ముఠా గోపాల్, సయ్యద్ హాకీం హుస్సేన్, సయ్యద్ వహీద్ హుస్సేన్లు బహుమతులు అందజేసి ప్రసంగించారు. రాష్ట్రంలోని బాడీ బిల్డర్ని ప్రోత్సహించేందుకు సయ్యద్ హాకీం ఈ పోటీలను నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వపరంగా కూడా ఈ పోటీలను నిర్వహించి ప్రోత్సహించే సంస్థలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ పోటీల వల్ల యువత చెడు ఆలవాట్లకు లోనుకాకుండా శరీర దారుఢ్యం పెంచుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెచ్యూర్ బాడీ బిల్డర్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షుడు బెన్ని ఫ్రాన్సిస్, ప్రధాన కార్యదర్శి ఎం. ఏ. సలీం. కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ ఏజాజ్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవిందుకుమార్యాదవ్, బీఆర్ఎస్ యువజన నాయకుడు మ జైసింహ నాయకులు సయ్యద్ ముక్తార్ హుస్సేన్, బాడీ బిల్డర్స్ ఆసోసియేషన్ ప్రతినిదులు పాల్గొన్నారు

## గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీ సీసల బస్తీలో గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా కార్పొరేటర్ కోలుకుల జగన్ ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు, ఈరోజు డివిజన్ యూత్ నాయకులు కొలుకుల సాయి నరసింహ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెలు బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్లు రుద్ర అశోక్, విజయ్ రాం రెడ్డి, నాయకులు మల్లేష్, జై హింద్, పాపిరెడ్డి, విఠల్, సూర్య, శైలు, పాపులూ గౌడ్, సత్యరాజు, గిరీష్, ప్రభాకర్, హాజీ, యాదగిరి, కిరణ్, వెంకటేష్, మంజుల, సంతోష, లక్ష్మి, శోభ,తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ మహా గణనాథుడిని దర్శించుకున్న యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** ఎండీఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ మంగళవారం ఖైరతాబాద్ మహా వినాయకుడిని దర్శించున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సంతోషంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాదిరి ప్రిథ్వీ రాజ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## క్షణంలో వెయ్యోవంతు కాలంలో జీవితం పట్ల దృక్పథం మారిస్తేచాలు
## జీవితాన్ని నిలబెట్ట గలుగుతాం'అంటున్నారు వన్డేఫ్ వలంటీర్లు



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 10 (నవభూమి ప్రతినిధి),** క్షణంలో వెయ్యోవంతు కాలంలో జీవితం పట్ల దృక్పథం మారిస్తేచాలు జీవితాన్నినిలబెట్ట గలుగుతాం' అంటున్నారు వన్డేఫ్ వలంటీర్లు. మానసిక ఒత్తిడి, ఇతరత్రా సమస్యలతో ఆత్మహత్య లాంటి ఆలోచనల నుంచి విముక్తి కల్పించడానికి జాతీయస్థాయిలో 24/7 సేవలు అందిస్తోంది వడ్లెఫ్ సంస్థ. దీని ఆధ్వర్యంలో గత కొంత కాలంగా పనిచేస్తున్న హైదరాబాద్కు చెందిన వలంటీర్లు తమ అనుభవాలు తెలియజేశారు.ఫోన్ కాల్స్ ద్వారా మమ్మల్ని సంప్రదించిన వారికి సంబంధించిన సమస్యల విషయంలో మేం పూర్తిగా గోప్యత పాటిస్తాం. కాల్స్ కోసం 24/7 అందుబాటులో ఉంటాం అంటున్న వలం టీర్లు చెప్పిన విశేషాలు వారి మాటల్లోనేసమస్యల్ని పంచుకుంటున్నాం. అవగాహన పెంచుకుంటున్నాం

ఆలోచనలనుంచి డైవర్ట్ చేస్తే ఆత్మహత్యలు తగ్గిపోతాయి .స్లో దేదాక మూమెంబర్ వెంకింగ్ గురించి అర్థమైంది. ఫోన్ చేసినప్పుడు వారిని కాసేపు డ్రైవర్డ్ చేస్తే చాలు చాలా వరకూ అత్మహత్య ఆలోచనలు సమసిపోతాయి. కొన్ని విషయాలు షేక్ చేసుకోవడం వల్లనే చాలా వరకూ భారం తగ్గుతుంది. జీవితం బాలా గొప్పదనే విషయం తెలిసేలా చేస్తా తప్ప సలహాలు, సూచనలు ఇవ్వ తొలుత ఫ్రీగా మాట్లాడలేదు కానీ కాసేపు గడిపాక ఫ్రీ మాట్లాడతారు. ఎవరికీ చెప్పటిని తీవ్రమైన బ్యాగింగ్ సంఘటనల నుంచి, భార్య వెళ్లిపోయింది. పిల్లలు లేదు దాకా ఎన్నో.. నేను 15 ఏళ్ల పాటు ప్రొఫెసర్ గా పనిచేశాను కాబట్టి నాకు ఈ పని కొంచెం సులభంగా దూరింది. చేసేవారిలో 90 శాతం నుంది కేవలల బాధలను చెప్పుకోవడం కోసమే చేస్తాడు. మాట్లాడుతుండగానే వారి స్కిల్స్ గుర్తించి వాటిని వారికి గుర్తు చేస్తాఒత్తిడికి మూలం అనుబంధాల విచ్చిన్నమే అసలు సమస్య పంచుకునేవారు లేకపోవడమేక్షణికావేశాలను మళ్లిస్తే... ఆత్మహత్యలు తగ్గించొచ్చు.. తమ అనుభవాలను వెల్లడించిన వన్లెఫ్ వలంటీర్లు..ఒత్తిడిని చిత్తు చేస్తూ. ట్రేషల్ ఐటీ పూర్తి చేశా. చదువుకునే సమయం నుంచీ ఒత్తిడి బాగా ఉండేది. అయితేలోకువగా చూస్తారేమోనని ఎవరికీ చెప్పలేకపోయేవాడ్ని అదే సమయంలో వన్డేఫ్ సంస్థ గురించి పోగొట్టుకోగలి గాను మరెంతో మందికి పరిష్కారంగా మారాలని పన్లెఫ్ వలం టీస్గా జాయినయ్యా. ముళ్లను ప్రతీ శనివారం శగంటల పాటు వలంటీర్ ఇంటి నుంచే చేస్తున్నా. తొలుత చాలా నెగిటివిటీ వస్తుంటుంది జాగ్రత్త అది ఫ్యామిలీ మెంబర్స్ హెచ్చరించారు. అయితే ట్రైనింగ్ తీసుకోవడం వల్ల నాకేమీ సమస్య అనిపించలేదు. స్టూడెంట్స్ పరీక్షల టైమ్ ఎక్కువ కాల్స్" రిగితే చేసుకున్నా అది నేను అనుభవించి వచ్చాను. కాబట్టి బాగా ఓటెక్ అను లవ్ ప్రొబ్లెమ్స్ కూడా వస్తున్నాయి. ఇతరుల సమస్యలు వినడం వల్ల మన సమస్యలు విన్నగా అనిపిస్తూంటాయి. వ్యక్తిగత జీవితంలో సమస్యల పరిష్కారానికి కూడా చాలా హెల్ప్ అయింది.నాలో ఉన్న ఖాళీని భర్తీ చేసుకుంటూ.రిటైర్మెంట్ తర్వాత కొంత ఎంపీనెస్ అనిపించి ఈ సేవలోకి వచ్చాను. నాకు విద్యార్థుల్లో ఆధిక గ్రీక్కు సంబంధించిన ఒత్తిడి అందకాలు, విభిన్న భాషల్లో పట్టు ఉండనం వల్ల దేశవ్యాప్తంగా కాల్స్ వస్తుంటాయి. రిలేషన్ షిప్పు సంబంధించినవే ఎక్కువగా వస్తున్నాయి. 'నేను అమ్మాయిని కాను నాకు పెళ్లి చేయాలని అనుకుంటున్నారు గారి అబ్బాలు మనస్తత్వం అని చెప్పలేకపోతు న్నాంటూ అమ్మాయి చేసిన కాల్, అలాగే ఓ అమ్మాయి తనను ప్రేమ పేరుతో డబ్బులు ఖర్చుపెట్టించి వదిలేసిందని, నేనెంతో తెలివిగల వాన్ని అనుకునేవాన్ని ఎలా ఇలా మోసపోయానో అంటూ మరో అబ్బాయి కాల్... ఇలాంటివి కొన్ని గుర్తుండిపోయే సమస్యలు వస్తుంటాయి. వారితో మాట్లాడడం ద్వారా వారిలో కొత్త ఆరోచనలు వచ్చేలా చేయడమే ముఖ్యం తప్ప సలహాలు, సూచనలు ఇవ్వరం –రుక్మిణి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్హైటెక్ సిటీలో ఐటీ ఉద్యోగినిగా చేస్తున్నా. ఏడాది నుంచి పన్లో వలంటీర్ రాత్రి నుంచి 11 గంటల సమయంలో కాల్స్ అటెండ్ అవుతుంటా. ఇష్టం వచ్చినట్టు బోన్స్ తీసుకున్నాం కద్దిలేకపోతున్నాం లాంటి సమస్యల నుంచివికాకు తర్వాత లోన్లీనెస్ ఫీస్ చేయలేకపోతున్నాం దాకా ఎన్నో రకాల సమస్యలతో కాల్స్ వస్తున్నాయి. నాకు అర్థం అయిందేమిటంటే... ప్రాదెమిని ఇతరులతో షేర్ చేసుకుం టి మమ్మల్ని ఎలా ఇడ్జ్ చేస్తారో అని భయంతో చాలామంది ఒత్తిడికి గురవుతున్నారు. ఈ వలంటరీ విధుల వల్ల అనేక రకాలసమస్యలపై యుక్తవయసులోనే అవగాహన జీవితం మీద ఆశ చిగురించేలా చేయొచ్చుఇతరులతో పోల్చడం, ర్యాగింగ్, మిగిలిన వారిలో నుం చాలు అంచనాలు, తీర్చలేని డిమాండ్లు, సందేహాలు విరస్పరం నిందించుకోవడం తగాదాలు, వాదనలు, కోపం, ఆందోళన, ఆర్థిక సంక్షోభాలు, వంటివి ప్రతికూలతకు దారి తీసిన ఫలితంగానే ఆత్మహత్యకు ఆలోచనలు చేస్తారు. అలాం టివారిలో జీవితం పట్ల ఆసక్తి పెంచే ఆలోచనల్ని ప్రోత్సహిం కడు సానుకలతను అందించడం, జీవితం అప్పుడే. అయిపోలేదని నొక్కిచెప్పడం కోసం మే ఒక స్టాండ్ తీసుకోవడానికి ప్రోత్సహించడం చేస్తాం. ఒక్కో కాల్ అత్యధికంగా 45 నిమిషాల పాటు వింటాం. మా దగ్గర సీనియర్ కౌన్సెలర్లు ప్రొఫెషనల్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ ఉన్నారు. కాలర్స్ మాటల్ని బట్టి ప్రమాదస్థాయిని అర్థం. చేసుకొని వెంటనే భోగ్యం చేసుకొని, 3 నుంచి 4 ఫాహి ఆప్ లు, కౌన్సెలింగ్ సెషన్స్ కొనసాగిస్తాం పడుగా మా పన్ ఫ్ ద్వారా ఏడాదికి 30 మంది వరకూ ఆత్మహత్య ఆలోచనల నుంచి దారి మళ్లించామని చెప్పగలను మరింత మందిని వలంటీర్లుగా చేరమని ఆహ్వానిస్తున్నాం. ఈ వలంటీర్ పర్క్ మన ద్వారా మరికొందరికి జీవితం మీద ఆశ తిగులు లేలా చేయడంతో పాటు మన జీవితంలోనూ ఎన్నో మంచి మార్పులకు దోహదం చేస్తుందని కచ్చితంగా చెప్పగలను. డికా , వన్డేఫ్ నిర్వాహకులు

## వినాయ నిమజ్జనం సందర్భంగా చెరువులను పరిశీలించిన
## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** వినాయ నిమజ్జనం సందర్భంగా చెరువులలో ఏర్పాటు చేసిన పనులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. వినాయ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా, సఫిల్ గూడ, అల్వాల్ చెరువులలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఏర్పాట్లు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులలో లోతు ఎంతవరకు ఉందని, ఎన్ని క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారని అడిగి, అవసరమైతే అదనపు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి చెరువుల దగ్గర తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టరు తెలిపారు. ప్రజలకు అవసరమైన మేరకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని అదనపు కలెక్టరు ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజు, తహాసీల్దార్లు సుచరిత, రాములు, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాగణపతిని దర్శించుకున్న యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ యువజన నాయకుడు వీ. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు మంగళవారం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఏటా మహాగణపతిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు. మహాగణపతి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే గాంధీకి వివేకా నందనగర్ డివిజన్ శుభాకాంక్షలు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10, (నవభూమి ప్రతినిధి) :** ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పీఏసీ ) గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మంగళవారం వివేకానంద నగర్ డివిజన్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, శ్రేయబిలాషులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, రాధ బాయి, శివ సాగర్, లక్ష్మీ నర్సయ్య, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి పలువురు శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10, (నవభూమి ప్రతినిధి) :** ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని ఆయన నివాసంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, కాశినాథ్ యాదవ్, పోశెట్టి గౌడ్, మంజుల, అల్లం మహేష్, సంతోష్, బిరాదర్, తదితరులు పాల్గొన్నారు.

## 'నా ఖమ్మం కోసం-నేను' కు అపూర్వ స్పందన

**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్10:** మున్నేరు వరద భాదితుల సహాయార్ధం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు నా ఖమ్మం కోసం - నేను.. సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ కేతినేని హరీష్ తన కుమార్తె కేతినేని అపూర్వ పుట్టినరోజు సందర్భంగా కలెక్టరేట్ నందు 10,116 రూపాయల చెక్కును విరాళంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేశారు.

## మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్
- మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో లెక్చరర్స్ ట్రాన్స్ఫర్స్ అయి మూడు నెలలు గడుస్తున్న ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను భర్తీ చెయ్యకపోవడంతో కళాశాలలలో ఎస్ఎఫ్ఐ నాయకులు
- విద్యార్థులతో కలిసి ధర్నాలు నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు నాలుగు నెలల నుండి లెక్చరర్స్ ట్రాన్స్ఫర్ పని మీద ఉండి వాళ్లకు నచ్చినట్టుగా ట్రాన్స్ఫర్లు పెట్టుకొని మేడ్చల్ జూనియర్ కళాశాలలో ఉన్న లెక్చరర్స్ ట్రాన్స్ఫర్ చేయించుకుని వెళ్లిపోయి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు లెక్చరర్స్ ని జూనియర్ కళాశాలలో భర్తీ చేయలేదు... లెక్చరర్స్ భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సబ్జెక్ట్ బోధించే లెక్చరర్స్ లేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ తీసుకున్నమేమో అని గంద్రగోళంలో విద్యార్థులు ఉంటున్నారు. ఇంకొన్ని రోజులైతే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు సమయం వస్తుంది. పరీక్షలో ఏమి రాయాలి వాళ్ళు ఇప్పటివరకు ఒక సబ్జెక్టు కూడా సరిగా సిలబస్ అవ్వలేదు విద్యార్థులు పరీక్షల్లో ఏమి రాస్తారని చెప్పేసి ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, బడుగు, బలహీన విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని బాగా చదువుకోవాలని ఎన్నో కలలు కని తీరా చూస్తే విద్యార్థినీ,విద్యార్థులకు కలలు కలగానే మిగిలిపోయేటట్టు కనిపిస్తుందన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ కళాశాలలో ఖాళీ ఉన్న లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీన విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉంటే విద్యార్థులు ఎలా చదవగలరు ప్రభుత్వ అధికారులకు,ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేసి సక్రమంగా విద్యార్థులకు సబ్జెక్టు చెప్పే విధంగా కేటాయించాలని కోరారు. ఈ రెండు, మూడు రోజుల్లో కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకపోతే చలో సెక్రటేరియట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయకపోతే కలెక్టర్ ఆఫీస్ ముందు విద్యార్థులతో కలిసి బుక్స్ తీసుకొని అక్కడే చదువుకుంటామని అన్నారు. లెక్చరర్ పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తే అప్పుడే కళాశాలకు వెళ్లి చదువుకుంటాం లేకపోతే కలెక్టర్ ఆఫీస్ ముందే విద్యార్థినీ,విద్యార్థులు చదువుకుంటాన్ని హెచ్చరించారు. తెలియజేశారు. ప్రిన్సిపల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇన్ని రోజులు ఆలస్యమైనా త్వరలో కళాశాలలో అన్ని సబ్జెక్టులకు లెక్చరర్స్ లను కేటాయిస్తామని ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులతో, విద్యార్థులతో ప్రిన్సిపల్ మాట్లాడడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సుమన్, బాబు, శ్రీకాంత్, రమేష్, అరవింద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో
# వేగంగా అడుగులు






(1వపేజీ తరువాయి) ఇది స్థాపించబడిన అభ్యాసం నుంచి గణనీయమైన నిష్క్రమణగా అనిపించినప్పటికీ, 2027-28 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా 2047 నాటికి %వి%30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారాలనే భారతదేశ లక్ష్యంతో ఇది సరితూగుతుందని మేము విశ్వసిస్తున్నాము. చివరగా, కొన్ని ఖర్చులు, తరచుగా "ఉచితాలు" అని తప్పుగా లేబుల్ చేయబడి, వాస్తవానికి, అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు. రైతు భరోసా, వ్యవసాయ రుణాల మాఫీ ఆహార సబ్సిడీలు వంటి కార్యక్రమాలు మన బలహీన వర్గాలకు ఆర్థిక స్థిరత్వం సామాజిక భద్రతను కలిగిస్తాయి. ఈ కార్యక్రమాలను మన ప్రజల సంక్షేమానికి అవసరమైన పెట్టుబడులుగా గుర్తించాలని మేము కమిషన్‌ను కోరుతున్నాము.

మరోసారి, ఫైనాన్స్ కమిషన్‌లోని గౌరవనీయ సభ్యులను నేను స్వాగతిస్తున్నాను మీ సమయం శ్రద్ధకు ధన్యవాదాలు. తెలంగాణ మరియు దేశానికి మరింత సమగ్రమైన ఆర్థికంగా సాధికారత కలిగిన భవిష్యత్తును రూపొందించడానికి మేము మీతో పరస్పర చర్చ కోసం ఎదురుచూస్తున్నాము.

## బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా గోనె మాల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి నాయకులు కార్యకర్తల సమక్షంలో నియామక పత్రం అందుకున్న గోనెమల్లారెడ్డికిహృదయపూర్వకశుభాకాంక్షలు నీ నాయకత్వంలో రైతులకు, పార్టీకి ఎంతో ప్రయోజనం చేకూరి ఎనలేని గౌరవ%శీ% తేవాలని పోలీసులు కృష్ణారెడ్డి కోరారు.

## రూ. 92 వేలకు గణనాథుడి లడ్డూను దక్కించుకున్న శ్రీనివాస్ చౌదరి



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సి అపార్ట్మెంట్ లో నిర్వహించిన గణపతి లడ్డువేలం పాటలో అదే అపార్ట్మెంట్ కు చెందిన శ్రీనివాస్ చౌదరి రూ. 92 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. సోమవారం నిమజ్జనం సందర్భంగా జరిగిన లడ్డు వేలం పాటలో శ్రీనివాస్ చౌదరి, రజిని దంపతులు కూతురు వికాసిని, కుమారుడు శ్రీ ముకుంద్ చౌదరి పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా స్వామి వారి వస్త్రాలు నామాల శ్రీధర్ గౌడ్ రూ. 22 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలన్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ రెసిడెన్సి అధ్యక్షుడు మురారి రావు, మహేందర్ నాయక్, నాగరాజ్ యాదవ్, శివప్రసాద్ శ్రీనాథ్, వాసు, సుమన్, విజయ్, చైతన్య కుమార్ రెడ్డి, శ్రీహరి, గోపి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ చౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు గిరివర్ధన్,రావుల శేషగిరి గణేష్ యూత్ అసోసియేషన్ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సూరారం సాయిబాబా నగర్ కృషి కాలనీ స్ట్రీట్ 1 మహారాజా గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.

## విజయవాడ ఖమ్మం మహబూబాబాద్ వైరాలలో విస్తృత సహాయ కార్యక్రమాలు నిర్వహించిన అమ్మని ఫౌండేషన్





**హైదరాబాద్/వైరా, 10 సెప్టెంబర్ (నవభూమి ప్రతినిధి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన ఆస్తి నష్టం అక్కడక్కడ ప్రాణ నష్టం కూడా సంభవించింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ యంత్రాంగాలు చేస్తున్న సహాయానికి రెండు రాష్ట్రాల్లోని స్వచ్ఛంద సంస్థలు తోడై బాధితులకు అండగా నిలవడం అభినందనీయం. ఈ క్రమంలో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అమ్మని ఫౌండేషన్ వరద బాధితులకు అండగా నిలబడటానికి స్వయంగా రంగంలోకి దిగి ఆపన్నులకు సహాయం హస్తం అందించారు. అమ్మ నీ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అమ్మని మలుగు వారి బృందంతో గత నాలుగు రోజులుగా విజయవాడ మహబూబాబాద్ ఖమ్మం వైరాలలో వరద బాధితులకు ఆపన్న హస్తం అందించారు. గత మూడు రోజులుగా విజయవాడ ఖమ్మం మహబూబాబాద్ లలో వరద బాధితుల చెంతకు వెళ్లి స్వయంగా నిత్యవసర వస్తువులు దుప్పట్లు తదితర అవసరాలను అందజేశారు. దీనిలో భాగంగా మంగళవారం వైరా నియోజకవర్గంలో అమ్మనీ ఫౌండేషన్ వారి సహాయ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మని ఫౌండేషన్ చైర్మన్ అమ్మని మలుగు,ఆమె బృందానికి అభినందనలు తెలియజేశారు. హైదరాబాదు నుండి వచ్చి వరదల కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వారికి అమ్మని మలుగు ఒక తల్లిలా అండగా నిలబడ్డారని ప్రశంసించారు. నిరాశ్రయులైన బాధితులకు, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు బ్రెడ్లు బిస్కెట్లు వాటర్ బాటిల్లు అందజేశారు. మానవసేవే మాధవ సవ అని నమ్మే ప్రతి ఒక్కరూ ఇటువంటి ఆపత్కాలంలో బాధితులకు అండగా నిలబడటం నిజమైన మానవీయత అనిపిస్తుందని ఎమ్మెల్యే రామచంద్ర మాలోత్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మని ఫౌండేషన్ బృందానికి చెందిన వెంకటరెడ్డి, అక్బర్, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలి

■ ఎంపీలు డికే అరుణ, ఈటల రాజేందర్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిర్వహించిన సంస్థాగత పర్వం సభ్యత్వ నమోదు కార్యక్రమం బాచుపల్లి లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి , అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు పెద్దలు డీ కే అరుణమ్మ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేయడం జరిగింది. ముఖ్య అతిథులకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పండ్ల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ముఖ్య అతిథులు సభని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి పార్టీ ఈసారి కూడా అత్యంత సభ్యత్వ నమోదు నిర్వహించాలని ఎలక్షన్లో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ విధంగా ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి నమోదు కార్యక్రమం చేయించాలని, స్టాల్స్ నిర్వహించాలని కుత్బుల్లాపూర్లో పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కన్నా ఎక్కువ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మువ్వ జయశ్రీ గారు మాధవి,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి , ప్రధాన కార్యదర్శి సుధా , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు గిరివర్ధన్ రెడ్డి నరహరి తేజ విగ్నేశ్వర్, ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి గరిగే శేఖర్ , డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత పున్నా రెడ్డి , పత్తి సతీష్ , దుర్యోధన , కంది శ్రీరాములు , పులి బలరాం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా కోదండరెడ్డి నియామకం హర్షణీయం

■ ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6 (నవభూమి ప్రతినిధి):** కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డిని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా నియమించడం పట్ల టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నివాసంలో కోదండరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సాధారణ కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యేగా, జాతీయ కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా సేవలు అందించి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా నియమింపబడినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, దెంది రామిరెడ్డి, పాండాల యాదయ్య గౌడ్, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

# చంపాపేట్ డివిజన్లో మాధవ్ నగర్ కాలనీలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం



**నవభూమి ఎల్బీనగర్ ప్రతినిధి–** ఈరోజు చంపాపేట్ డివిజన్లోని మాధవ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు పూజా కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మరియు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఈ కాలనీ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను,ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాల నిర్వహణ ఉంటుంది గోగు శేఖర్ రెడ్డి యాదయ్య గౌడ్ పాండయ్య పురుషోత్తం రెడ్డి కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మోహన్ రెడ్డి మణిపాల్ రెడ్డి మొదలగు కాలనీ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మాజీ ఎమ్మెల్యే మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం





**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి–** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, శోకతప్తులైన ఆమె భర్త లక్ష్మారెడ్డి,కుటుంబ సభ్యులు , బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు

# ఆన్ లైన్ సభ్యత్వాన్ని తీసుకున్న ఎంపిలు

**నవభూమి/కుత్బుల్లాపూర్,** బిజెపి ఆన్లైన్ సభ్యత్వాన్ని ఎంపీలు ఈటల రాజేందర్ డీకే అరుణ చేతుల మీదుగా తీసుకుంటున్న జెకె శేఖర్ యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



## ఆలయ ధర్మకర్త పద్మారావు

# అంతిమ యాత్రకు భారీగా తరలివచ్చిన జనం

- దారి పొడవునా పూల వర్షం కురిపించిన అభిమానులు
- ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి





**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో గల శ్రీ బందర్ పోచమ్మ , శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల ధర్మకర్త ఏ పద్మారావు అంతిమయాత్ర కు భారీగా జనం, అభిమానులు, శ్రేయోభిలాషులు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మంగళవారం మధ్యాహ్నం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో గల తాళ్లబస్తీ లోని పద్మారావు నివాసం నుంచి బయలుదేరిన అంతిమయాత్ర విష్ణు పురి , ఆర్.కే నగర్ మీదుగా పయనించి శ్రీ బందర్ పోచమ్మ ఆలయం వద్దకు చేరుకున్నది. పద్మారావు అంతిమయాత్ర ను చాలాసేపు ఆలయం వద్దనే నిలిపివేసిన అభిమానులు పద్మారావు అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా , ఆనంద్ బాగ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ మీదుగా అంతిమయాత్ర పయనించి స్మశాన వాటికకు చేరుకుంది. అక్కడ పద్మారావు కుమారుడు ఈశ్వర్ రావు దహన సంస్కరణలు చేశారు. అంతకుముందు పద్మారావు ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహం వద్ద మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

# కాలుష్యం వలయంలో దుండిగల్ గిరిజన తండాలు

- ప్లాంటుతో తండాలకు తప్పని ఇబ్బందులు
- విషవాయులతో తండాల వాసులు,
- గిరిజన తండాలుపై కమ్ముకున్న పోగులు
- పట్టించుకోని పిసిబి అధికారులు





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** దశాబ్దాకాలంగా ఒకటే బాధ కాలుష్యం కాలుష్యం ఒక పక్క కాజీపల్లి గడ్డపోతారం విష వాయువులు మరోపక్క రాంకీ పవర్ ప్లాంట్ ఇలా రక రకాలుగా మా గిరిజన తాండలపై విష వాయువులు వదులు తున్నాయి స్వచ్ఛమైన గాలి పిలవాలి అంటే మా ప్రాంతంలో ఎంతో ఎంతో కష్టం కనీసం వాకింగ్ చేయలేని పరిస్థితిలో గిరిజన తాండలు అల్లాడుతున్నాయి నగరానికి కూత వేటు దూరంలో ఉన్నాము అని సంతోష పడాలో ఇదేమి నరకం అని ఇక్కడి నుండి వెళ్లిపోవాలో అర్థం కావడం లేదు సాయంత్రం ఐతే చాలు మా ఇండ్లు అన్ని తెల్లటి పొగతో మూసుకో పోతాయి ఎవరైనా చూస్తే వర్షం నీళ్లు అనుకునే ల ఉంటుంది చినుకు పడితే చాలు మా గిరిజన ప్రజల గుండెలో రైలు పరుగేడుతాయి ఎందుకు ఈ వివక్ష మాపై పీసీబీ వారు పట్టించుకోరు 2001 లో ఎదో మాయ మాటలు చెప్పి రాంకీ ఏర్పాటు చేసారు ఎదో చేస్తాం అది ఇది అని చేసింది లేదు చేసేది లేదు అది ఆలా ఉంటే ఇప్పుడు పవర్ ప్లాంట్ తో బాధ ఇక్కడ తాండ లు ఉన్నాయి 100మీటర్లు దూరం ఉంది అని కనీసం పీసీబీ వాళ్ళు పట్టించుకోకుండా ఎలా పర్మిషన్ ఇచ్చారు అనేది అర్థం కానీ పరిస్థితి తీరా ఇది ఇలా ఉంటే ఇప్పుడు జిహెచ్ఎంసి వారికీ చెత్త డంపింగ్ యర్డు అంటున్నారు మా తాండలను మనుషులుగా కూడా గుర్తించలేని పరిస్థితి ఎందుకు ఎందుకు మాకు ప్రభుత్వలు పట్టించుకోవడం లేదు రాంకీ పవర్ ప్లాంట్ డంపింగ్ యర్డు కి మేము బలి కావాల్సిందే నా మా సమస్య ఎవరికీ పట్టడం లేదు కొందరు ఫోన్ కూడా రిసీవ్ చేయడం లేదు పీసీబీ పట్టించుకోదు ఎవరికీ చెప్పాలి మా సమస్య గిరిజన బిడ్డలు బలి కావలిసిందేనా కౌన్సిల్స్ శంకర్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు.

# సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేయాలి

- బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్
- ఆదిభట్లలో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6 (నవభూమి ప్రతినిధి):** సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ బూత్ అధ్యక్షులు రామగళ్ళ నరసింహ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ సిద్ధాంతాల పునాదుల మీద ఏర్పడినటువంటి పార్టీ బీజేపీ అన్నారు. సిద్ధాంతాల ఆధారంగానే ప్రజలను ఆకర్షిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని చెప్పారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్నటువంటి ఏకైక పార్టీ ఒక భారతీయ జనతా పార్టీ అని అన్నారు. వెనుకబడ్డ భారత దేశాన్ని ప్రధాని మోదీ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధి, సంక్షేమం అన్నివర్గాలకు అందిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీతో పాటు మరెన్నో ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆదిభట్ల నుండి పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేసి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పండల లక్ష్మీపతి గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుడి దేవుని సతీష్ గౌడ్, గీత సెల్ కన్వీనర్ యాదయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ భరత్, నరేందర్, రమేష్, నరసింహ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సిఎం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మరియాదా మహేష్ ,వైస్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్, క్యాషియర్ ఎస్కె ఖాజా, అడ్వైజర్ రమేష్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి .లాయక్, అజయ్, గఫ్ఫార్, సయెద్ .షబీర్ మరియు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడుదాం

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో ఉన్న విరనారి చాకలి ఐలమ్మ గారి విగ్రహం దగ్గర పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ భూమి బుక్తి వెట్టిచాకిరి విముక్తికై జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు జాకీర్దారులకు ఎదిరెడ్డి నిలబడిన వీర వనిత ఐలమ్మ విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దొర కు అయన గుండాలకు భయపడకుండా కమ్యూనిస్ట్ పార్టీ అండతో మల్లు స్వారాజ్యం భీంరెడ్డి నర్సింహా రెడ్డి నాయకత్వం లో చాకలి (చిట్యాల)ఐలమ్మ తను పండించిన పంటను దఖించుకోవటం కోసం చేసిన పోరాటం అమోఘమైనది అని గుర్తు చేశారు ఐలమ్మ స్ఫూర్తి తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈ దేవదానం ఖలీల్ శ్రీనివాస్ దుర్గా నాయక్ మల్లేష్ మహారాజ్ జహీర్ మడేలా ప్రజా రజక సేవ సంఘం నాయకులు మణికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు .

## ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీను మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక నవభారత్ రాజీవ్ నగర్ లోని ఆయన స్వగృహంలో భౌతికకాయానికి కొత్వాల పూల మాల వేసి నివాళులర్పించారు. ముద్దంగుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలంగాణా ఉద్యమంలో ఆయన నిర్వహించిన చురుకైన పాత్రను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో

# అట్టహాసంగా టీచర్స్ డే వేడుకలు

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 10 (నవభూమి ప్రతినిధి)–** రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా టీచర్స్ డే వేడుకలుఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన రావ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ నారాయణగూడ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో గురువులు చేసిన సేవలను గౌరవిస్తూ గురువులకు విద్యా ప్రదాత గురుసేవ పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు గా రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి డా. శ్రీరాములు, ఫెలీనా మిస్సెస్ ఇండియా విన్నర్ డాక్టర్ సూర్య రేవతి మెతుకూరు, ప్రఖ్యాత న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ, రెడ్ క్రాస్ వరంగల్ స్టేట్ ఎంసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి భారత దేశ రెండవ రాష్ట్రపతిగా సేవలందిన తీరు మనందరికీ ఆదర్శమని, శూన్యాన్ని తొలగించి జ్ఞానమును ప్రసాదించే దేవదూత అని, రాయిలాంటి మనుషలను అందమైన శిల్పాలుగా చెక్కే శిల్పి గురువు అని అందుకే ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని తెలిపారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా గురువులందరికి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. లోకం తెలియని పసివాడైన, లోకాలేలే పైవాడైనా, ఆది గురువు నీ తల్లిని మొదలు, జ్ఞానం పంచే ప్రతి ఒక్కరిలో కొలువుండేది గురువే కదా, కనిపించే గురువే దైవం కదాఅని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను గౌరవించాలని తెలిపారు. మేము రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిసారి ఉపాధ్యాయుల సేవలను కొనడుతూ వారికి అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో కూడా గురువులను గౌరవిస్తూ టీచర్స్ డే వేడుకలు జరుపుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా అసఫ్ జాహి వంశస్థులు 9వ నవాబ్ రౌనహ్ యార్ ఖాన్, రాష్ట్ర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కమిటీ సభ్యులు డా. బి విజయ్ భాస్కర్ గౌడ్, హైదరాబాద్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్, మార్క్ ఇన్ఫ్రా బిల్డర్ అండ్ డెవలపర్ ఎండి మాజీద్, మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏవి రావు, వీరమని, సందేశ్, వినయ్ కిషోర్, జ్యోతి, అభిషేక్, మాజీ ఎంసీఏ సభ్యులు మహమ్మద్ రియాజుద్దీన్, హైదరాబాద్ డివిజనల్ కన్వీనర్ ధర్మతేజ, సికింద్రాబాద్ డివిజనల్ కన్వీనర్ ఆయుబ్ ఖాన్, అవార్డు గ్రహీతలు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.










## బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి )** చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్, ఎన్ ఎల్ బి నగర్ లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విఘ్నాధిపతి అయిన వినాయకుడిని పూజించడం ద్వారా చేపట్టే పనుల్లో ఆటంకాలు తొలగడంతోపాటు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు కలుగుతాయన్నారు. అనంతరం వినాయక ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నాయకులు మక్సుద్ అలీ, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నర్సింగ్ రావు, ఆకుల ప్రభాకర్, బస్వ రాజు, ప్రకాష్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.









## తూంకుంట మున్సిపాలిటీ వార్డుగా శామీర్‌పేట






**శామీర్‌పేట, సెప్టెంబర్ 10 (నవభూమి ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వ, సిడిఎంఏ ఆదేశానుసారం శామీర్ పేట, బాబాగూడ, బొమ్మరాసిపేట గ్రామ పంచాయితీలను తూంకుంట మున్సిపాలిటీ వార్డుగా మార్చేశారు. మంగళవారం తూంకుంట మునిసిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ ఆధ్వర్యంలో సిడిఎంఏ అసిస్టెంట్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ జ్యోత్స్న రికార్డులు సీజ్ చేసుకొని చార్జి తీసుకున్నారు. కార్యక్రమములో శామీర్ పేట ఎంపిడిఓ మమత, ఎంపిఓ వినూత్న, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, సిబ్బంది, గ్రామ పంచాయితీ మాజీ పాలకవర్గ సభ్యులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన షఫి హుస్సేను





**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రపిసిసి అధ్యక్షులుగా, ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ ఏసిసి అధిష్టానం శుక్రవారం నాడు నియామకం చేసింది. గాంధీభవన్ లోఈ సందర్భంగా తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ పూలమాలవేసి ఘనంగా సత్కరించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**గుండాల సెప్టెంబర్ 10 నవభూమి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ పోరాటం ఓ మైలురాయి అని ఐలమ్మ స్ఫూర్తితోనే ఉద్యమం ఉధృతమై తెలంగాణ విముక్తి అయిందని పలువురు అభిప్రాయపడ్డారు. మంగళవారం చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సభ గుండాల సెంటర్లో గడ్డం లాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు, ఇల్లందుల నరసింహులు, నరసింహారావు, ఎస్కే ఆజాద్, బొమ్మెర రాంబాబు, తదితరులు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం దేశ్ముకులు దొరల ఆగడాలను వ్యతిరేకించి ఆంధ్ర మహాసభలో చేరి ఉత్పత్తి వర్గాలను ఒకటి చేసి దొర రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించడమే కాకుండా ఇతర సంస్థనాలన్నీ ఇంటి చేయడంలో ఆమె పోరాటం ఓ మైలురాయని అన్నారు. 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచింది ఆ పోరాటమని ఆమె స్ఫూర్తి పోరాటం మరువలేనిదని,

# నియంతగా మారిన రేవంత్

## ■ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** నిన్న మూడు మూడు ఫైనాన్సియల్ కమిటీలను ఏర్పాటు చేస్తూ అసెంబ్లీ బులెటిన్ విడుదల చేశారు ..ఈ మూడింటి లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కి ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది

..రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే పద్దులకు సంబంధించి పర్యవేక్షిస్తుంది .సహజంగా ప్రశ్నించే ప్రతిపక్షానికే పీ ఏ సీ చైర్మన్ పదవి ఇవ్వడం దేశం లో ఆనవాయితీగా వస్తోంది .పి ఏ సీ చైర్మన్ పదవిని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కు %జూఖఎ% చైర్మన్ పదవి ఇవ్వడం పార్లమెంటరీ స్ఫూర్తికి ,సాంప్రదాయాలకు విరుద్ధం .దుర్మార్గం లో మొత్తం 13 సభ్యులు ఉండాలని ఇందులో తొమ్మిది మంది అసెంబ్లీ నుంచి ఉండాలని అసెంబ్లీ రూల్ బుక్ లో స్పష్టంగా ఉంది సభ్యులను సెలక్షన్ పద్దతిన కాకుండా ఎలెక్షన్ పద్ధతి లో ఉంటుంది .అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్పీకర్ ఫైనాన్షియల్ కమిటీల ఎలక్షన్ షెడ్యూల్ ప్రకటిస్తారు

..గత అసెంబ్లీ సమావేశాల చివరి రోజున కమిటీల ఎన్నిక షెడ్యూల్ ను ప్రకటించారు .రెండు గంటల్లో నామినేషన్లు వేయడం ఉపసంహరించడానికి సమయం ఇచ్చారు .అంతా హడావుడిగా జరిగింది .%జూఖఎ% ఎన్నిక పూర్తయిన తర్వాత స్పీకర్ అసెంబ్లీ లోనే కమిటీ సభ్యుల పేర్లు ప్రకటించాలి

..దానికి విరుద్ధంగా 38 రోజుల తర్వాత అసెంబ్లీ కమిటీ లను ప్రకటించారు

..అసెంబ్లీ రూల్ బుక్ లో 250 రూల్ కింద %జూఖఎ% కి సంబంధించి ప్రతిపక్షానికి సంఖ్య ను బట్టి సభ్యుల సంఖ్యను కేటాయిస్తారు .బీ ఆర్ ఎస్ కు నిబంధనల ప్రకారం లో ముగ్గురు సభ్యులకు అవకాశం ఉంటుందని చెబితే నామినేషన్లు వేశాము .నేను ,హరీష్ రావు ,గంగుల కమలాకర్ నామినేషన్లు వేశాము .మధ్యలో అరికెపూడి గాంధి పేరు ఎక్కడ్నుంచి వచ్చింది సభ్యుల కన్నా ఎక్కువ నామినేషన్లు వస్తే ఓటింగ్ జరగాలి .ఓటింగ్ జరగకుండానే హరీష్ రావు నామినేషన్ ను ఎలా తొలగించారు .అరికే పూడి గాంధీ బీ ఆర్ ఎస్ తరపున నామినేషన్ వేయడానికి ఎవరు అనుమతించారు .అరికే పూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకోవడం ప్రపంచ మంతా చూసింది .అన్ని పత్రికల్లో గాంధీ కాంగ్రెస్ లో చేరినట్టు ఫోటోలతో సహా వచ్చింది .తాను కప్పుకున్నది కాంగ్రెస్ కండువా కాదని ఇపుడు గాంధీ బుకాయిస్తే ఎలా కుదురుతోంది .పేపర్లో కాంగ్రెస్ లో చేరినట్టు వచ్చిన వార్తలు తప్పయితే మరుసటి రోజు గాంధీ ఎందుకు ఖండించలేదు .గాంధీ కి చైర్మన్ పదవి ఇచ్చి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని అసెంబ్లీ సాక్షిగా ఖూనీ చేసింది .ప్రతిపక్ష నేత ను సంప్రదించే చైర్మన్ పదవి ఇవ్వడం దేశం లో ఆనాదిగా వస్తోంది .ఇపుడు ఎవర్ని అడిగి గాంధీ కి చైర్మన్ పదవి ఇచ్చారు .బహుశా ప్రతిపక్షానికి చైర్మన్ పదవి ఇవ్వక పోవడం దేశం లో ఇదే మొదటి సారి కావొచ్చు .తెలంగాణ అసెంబ్లీ మెంబెర్స్ హ్యాండ్ బుక్ 65 వ పేజీ లో చైర్మన్ పదవి ఎవరికిస్తారో స్పష్టంగా ఉంది .ఉమ్మడి రాష్ట్రం లోనూ తెలంగాణ లో మొన్నటి వరకు ప్రతిపక్షానికే చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీ గా వస్తోంది .తెలంగాణ ఏర్పడ్డాక కిష్టా రెడ్డి ,గీతా రెడ్డి ,ఒవైసీ లకు నిబంధనల ప్రకారం చైర్మన్ పదవి ఇచ్చాము .ఇందిరాగాంధి హాయం లో బీజేపీ కి చెందిన వాజపేయి కి చైర్మన్ పదవి ఇచ్చారు .మోడీ హాయం లో మొదటి రెండుపర్యాయాలు కాంగ్రెస్ కు ప్రతిపక్ష హోదా లేకున్నా చైర్మన్ పదవులు దక్కాయి .మొన్నటికి మొన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు కేసీ వేణుగోపాల్ ను కేంద్రం లో చైర్మన్ పదవి ఇచ్చారు .కాంగ్రెస్ పార్టీ కి ఢిల్లీ లో ఓ సూత్రం ..తెలంగాణ లో మరో సూత్రమా .రేవంత్ విధానాన్ని ఢిల్లీ లో పాటిస్తే అక్కడ కేసీ వేణుగోపాల్ కు చైర్మన్ పదవీ వచ్చేదా ?.రాహుల్ రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరుగుతారు ..ఆ రాజ్యాంగం తెలంగాణ కు వర్తించదా ?.హిమాచల్ లో పార్టీ మారిన ఎమ్మెల్యేల పెన్షన్ తొలగిస్తున్నారు .తెలంగాణ లో నేమో పార్టీ మారిన ఎమ్మెల్యే కు పిలిచి %జూఖఎ% పదవి ఇచ్చారు .రాహుల్ విధానాలు తెలంగాణ లో అమలు కావా ?.అరికే పూడి గాంధీ మీద అనర్హత పిటిషన్ పెండింగ్ లో ఉండగా స్పీకరు ఆయనకు చైర్మన్ పదవి ఎలా ఇస్తారు ?.హై కోర్టు తీర్పు ఇచ్చిన రోజే చైర్మన్ కు సంబంధించి పాలక పక్షం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది .నుంచి నామినేషన్ వేసిన హరీష్ రావు ను ఎందుకు బయటకు పంపించారు ?నామినేషన్ వేయని గాంధీ లోపలికి తీసుకొచ్చారు .హరీష్ రావు అంటే రేవంత్ కు భయం ?..గాంధీ ని అడ్డం పెట్టుకుని రేవంత్ శిఖండి రాజకీయం చేస్తున్నారు .స్పీకర్ భుజం మీద తుపాకీ పెట్టి సీఎం రేవంత్ బీ ఆర్ ఎస్ ను కాల్చాలని చూస్తున్నారు ..మొన్న జర్నలిస్టుల మీటింగ్ లో సీఎం రేవంత్ నీతులు చెప్పారు ..తెల్లారే గోతులు తవ్వారు .వ్యవస్థల్ని ధ్వంసం చేశారని కేసీఆర్ ను విమర్శించిన రేవంత్ %జూఖఎ% కమిటీ ల విషయం లో అతి పెద్ద ధ్వంసం చేశారు .రాహుల్ గాంధీ మాట కూడా వినలేని స్థాయికి రేవంత్ వెళ్లారా ? .కాంగ్రెస్ లో సీనియర్ అయిన జానా రెడ్డి లాంటి వారు కూడా రేవంత్ కు చెప్పే స్థితి లో లేరా ? . పై పునరాలోచన చేయాలని స్పీకర్ ను కోరుతున్నాం . నియామాకం పై తెలంగాణ బుద్ధి జీవులు స్పందించాలి పై స్పీకరు నిర్ణయం మారకపోతే గవర్నర్ ను కలవడం ఇతర మార్గాలను అన్వేషిస్తాం ..గాంధీ బీ ఆర్ ఎస్ కు చెందిన వాడే అని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారు .గాంధీ ని చైర్మన్ గా నియమించమని ప్రతిపక్ష నేత కేసీఆర్ సూచించారు ? ...కేసీఆర్ ను ఎపుడు సంప్రదించారో శ్రీధర్ బాబు చెప్పాలి .అన్ని నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయని శ్రీధర్ బాబు అంటున్నారు ..కేసీ వేణుగోపాల్ చైర్మన్ ఎలా అయ్యారో శ్రీధర్ బాబు అడగాలి ..రేవంత్ రెడ్డి పెద్ద నియంత గా మారాడు ..ఆయన తీరును ప్రతిఘటించి తీరుతాం

## జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి మృతి







## హై టెన్షన్ వైర్ల పక్కన అక్రమ నిర్మాణం

### విద్యుదాఘాతంతో చావు బతుకుల్లో భవన నిర్మాణ కార్మికుడు విట్టలయ్య

### దుండిగల్ మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వహాకం,

### ప్రాణయ ప్రాయస్దితిలో కార్మికుడు



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిలాపూర్ గ్రామంలో కనీస నిబంధనలు పాటించకుండా అక్రమంగా బహుళ అంతస్తుల భవనం ఓ వ్యక్తి. నిర్మాణం చేస్తున్నా, అధికారులకు పట్టాదా అని అధికారులను నీలదీస్తున్నారు అనుమతులు లేకుండా భహాళ్ధల భవనాన్ని నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనీ విమర్శలు వస్తున్నాయి. ఈ సాయంత్రం 4గంటల ప్రాంతంలో భవన నిర్మాణం లో పని చేసే విఠలయ్య అనే వ్యక్తికి సెంట్రింగ్ కర్రలను కడుతున్న క్రమంలో పక్కనే ఉన్న హై టెన్షన్ వైర్లు తగిలి షాక్ తో భవనం మూడవ అంతస్తు పై నుండి పడి తీవ్రగాయాలయ్యాయి.దీంతో స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు,కాగా విఠలయ్యా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు.తెలిపారు.

## ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి డివిజన్ నాయకులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10, (నవభూమి ప్రతినిధి) :** ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పీఏసీ ) గా నియమితులైన శేరిలింగం పల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి మంగళవారం పలువురు అభినందనల తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, శ్రేయబిలాషులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లం నాయుడు, శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ జగన్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని లో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిడిచిపోతుందన్నారు. రజాకార్లకు, పెత్తందారులకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడిన వీరవనితని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు. రుద్రా అశోక్. కృష్ణ గౌడ్. పాపిరెడ్డి. సన్నీ బాయ్. సత్యనారాయణ. సత్యనారాయణ. నాగరాజు. సతీష్. చంద్రమౌళి రాజు. విటల్. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మహాగణనాధుడికి పూజలు

### గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయి-నగేష్ ముదిరాజ్







**నవభూమి ప్రతినిధి వనస్థలిపురం:** ఖైరతాబాద్ మహాగణనాదుడిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ ఈ సందర్బంగా నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల విఘ్నాలు అన్ని తొలిగి సుఖసంతోషాలతో ఉండాలని విగ్నేశ్వరుని కోరుకొని,ప్రజలతో మాట్లాడారు, మరియు వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తుల భద్రత మరియు సదుపాయాల గురించి ఆరా తీశారు ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ ఉత్సవాలు నిర్వహిస్తున్న, మండప నిర్వాహకులను అభినందించారు మరియు భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరియు యువ నాయకులు పాల్గొన్నారు

## పటాన్‌చెరువులో 3వ రోజున శ్రీ విఘ్నశ్వర స్వామి వారిని ఆధ్యాత్మిక శోభాయాత్ర, గణపయ్య ప్రతిమల నిమజ్జనం







**ఖైరతాబాద్, సెప్టెంబర్ 10 (నవభూమి ప్రతినిది),**శ్రీ విఘ్నశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3 రోజులు వారి ఇంటి మండపం వద్ద శ్రీ బాలా గణపయ్య స్వామికి హైదరాబాద్ యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరుల చిట్ల కుందన్, కార్తీక్ ముదిరాజ్ 11రోజుల స్వామి కండువా ధారణ చేసి 11 రోజుల్లో నియమ నిష్ఠలతో కూడిన పూజలను వారి కుటుంబంతో సహా కలిసి పూజలు ఘనంగా నిర్వహించాను న్నారు. పూజలలో ఆధ్యాత్మికత శోబా సంతరించుకుంది, 3రోజులు భక్తులు అందరు కలిసి స్వామివారిని మూర్తిని ప్రతిష్టించి రోజూ నుండి ఏకదంతున్ని నామా జపంతో ఆర్తి, అభిషేకాలు అర్చనలు ధూపదీప నైవేద్యాలతో పూజించారు. 3వ రోజున బొజ్జ గణపయ్యను పటన్చేరులోని సాయి చెరువులో నిమజ్జనం చేశారు, ఈ ఆధ్యాత్మిక శోభాయాత్రలో నిమజ్జనానికి శ్రీమతి శ్రీ. శివ కుమార్ చిట్ల- మీడియా సంచాలకులు, పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల సోదరులు కుందన్, కార్తీక్ ముదిరాజ్, విద్యాసాగర్ మిత్రులు తదితరులు పాల్గోన్నారు.

### ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనం చేసిన ఆరు గ్రామ పంచాయతీల

## రికార్డులు అందుకున్న కమిషనర్ సాబేర్ అలీ







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో అనగా మంగళవారం రోజున ఘట్ కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘట్ కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రావు, ఘట్ కేసర్ మున్సిపాలిటీలో విలనం చేసిన ఆరు గ్రామ పంచాయతీల రికార్డులను తీసుకున్నారు. ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... అంకుశపూర్, ఆవుషాపూర్, ఎదులాబాద్, మాదారం, మర్రిపల్లి, ఘనపూర్ గ్రామ పంచాయతీలను ఘట్ కేసర్ మున్సిపాలిటీలో విలీనం అయినందున వారి యొక్క రికార్డులను స్వాధీనం చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఏ విధంగా అయితే అభివృద్ధి పదంలో నడుస్తుందో అదే విధంగా గ్రామ పంచాయతీలు కూడా మున్సిపాలిటీలో విలీనం కాగానే వాటిని కూడా బడ్జెట్లో తారతమ్యం లేకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. అదేవిధంగా గతంలో కూడా మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, పార్టీ నాయకులు, పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ఉప సర్పంచులు అందరూ కూడా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడం జరిగింది. మాకు సహకరిస్తే గ్రామ పంచాయతీలు ఇంకా కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, బి బ్లాక్ మహేష్ గౌడ్, ఒకటవ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ బండారి అంజనేయులు గౌడ్, 5 వ కౌన్సిలర్ అనురాధ, 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, 13 వ జహంగీర్,17 వ వార్డు కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు, 18వ వార్డు కౌన్సిలర్ కుతాడి రవీందర్, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు,మాజీ వార్డు మెంబర్ లు, వివిధ పార్టీల అధ్యక్షులు, సెక్రటరీలు, వివిధ పార్టీ నాయకులు, మున్సిపల్ మేనేజర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ మనవరాలికి కీలక పదవి





**హైదరాబాద్ , సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించాం..చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఐలమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని మా ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేశారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఇందిరా గాంధీ భూ సంస్కరణలు తెచ్చారు భూమి పేదవాడి ఆత్మగౌరవం..అందుకే ఇందిరమ్మ పేదలకు లక్షల ఎకరాలను పంచిపెట్టారు. ధరణి ముసుగులో కొందరు పేదల భూములను గుంజుకునే కుట్ర చేశారు. పేదల భూములను కాపాడేందుకే ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకై కృషి చేయాలి





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మఆధ్వర్యంలో తెలంగాణ

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి మృతి బాధాకరం

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డా సి. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అకాల మృతి తనను తీవ్రత దిగ్భ్రాంతికి గురి చేసిందని జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నేత చింపోడు అభిమన్యు రెడ్డి విచారం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నిలిచి రాజకీయంగా వెన్నుదనగా ఉన్న శ్వేత లక్ష్మారెడ్డి లేరన్న వార్తను తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని, ఆమే పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని రక్షించాలి

- గాజులు రామాపరం కైసర్ నగర్ లో సర్వే నెంబర్ 342లో కోట్ల రూపాయల ప్రభుత్వం భూమిని రక్షించాలి
- ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం భవనాలకు కేటాయించాలి
- భూబకాసురుడు బూర్గరాజ్‌పై దుండిగల్ పోలీసుస్టేషన్‌లో భూకబ్జా కేసులు
- బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అండతో రెచ్చిపోతున్నా బూర్గ రాజ్
- స్థలం ఏమి భూకబ్జాదారుని కాదని బోర్డ్ పెట్టడం విచిత్రం
- కుత్బుల్లాపూర్ రెవెన్యూ, అధికారుల ,సిబ్బంది అండతో రెచ్చిపోతున్నారు: బూరుగు రాజ్, తరుణ్
- కైసర్ నగర్లో కోట్ల రూపాయల స్థలం కనుమరుగై పోతుంది
- ఇది బూర్గగ రాజ్ (అలియాస్ ఏసుబాబు) కదా,,

**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** గాజులరామరం పరిధిలోని కైసర్ నగర్ ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయని, ఈ స్థలాన్ని రక్షించాలని స్థానికులు మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తాసిల్దార్ లకు వినతి పత్రం ఇచ్చారు. కైసర్ నగర్ కు చెందిన బురగ రాజు మేము కబ్జాదారులం కాము అని.బోర్డు పెట్టుకుని ప్రభుత్వ స్థలాన్ని ఇష్టం వచ్చినట్లుగా ప్లాట్ కు 15 లక్షల నుండి 20 లక్షల వరకు అమ్మకాలు చేస్తున్నాడని, 2013 లో కుంటి శ్రీశైలం, గొలుసుల సత్తయ్య, మరో ముగ్గురు వద్ద ఈ స్థలం కొన్నానని ఈ స్థలం సర్వేనెంబర్ 338, 339 అని బూరగ రాజ్ చెప్పడం జరుగుతుంది. నిజానికి ఆ స్థలం సర్వేనెంబర్ 342 లోనిది. పహాని ప్రకారమిది ప్రభుత్వ భూమిగా ఉంది. రెవెన్యూ అధికారులు సహకరించటంతో ప్రభుత్వ భూమిని ప్లాట్లు చేసి విక్రయిస్తు, లక్షల్లో అమాయకులనుంచి వసూలు చేసి సోమ్మ చేస్తుంటాడనీ విమర్శలు వస్తున్నాయి. బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో కోట్ల రూపాయల విలువచేసే , ప్రభుత్వం భూమి ప్రజా ప్రతినిధుల అండంతో అమ్మతు సోమ్మ చేసుకుంటున్నాడని చుట్టు ప్రక్కల వాళ్ల మండి పడుతున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అతను ఆడింది పాడిందే పాటగా తయారైంది. బూరుగా రాజు ,అలియాస్ ఏసుబాబు ) ఎస్టేటుల్లా బోర్డు పెట్టుకోవడం చూస్తే, బూరుగరాజ్ భూబాసురడు ఏంతో బరితెగించి పోయాడో చూస్తే కాని అర్ధం కాద్, ఇంకా బిఆర్ ఎస్ భ్రమలో ఉంట్ నిర్మాణాలు చేయడం విక్రయించడం అతనికి వెన్నతో విద్య, అతనీపై దుండిగల్ పోలీసుస్టేషన్ లో అప్పట్లో కేసులైనా విషయం తెలిసిందే..ఈ ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించి ప్రజల అవసరాల కోసం పాఠశాలకుఆసుపత్రులకుగ్రంథాలయాలకు.కేటాయించాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో గడ్డం మీది అశోక్, కూమార్ గౌడ్ పేర్కొన్నారు.





























# ఓల్డ్ ఏజ్ హెూమ్ వనస్థలిపురం టెలివిజన్ బహుకరణ

**నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్-** తమ సొంతవారి నిరాదరణ వలన నిరాశ్రయులై, మా ఓల్డ్ ఏజ్ హెూమ్ నందు ఆశ్రయం పొంది నిరాశ నిస్పృహల తో కాలం వెళ్లదీస్తున్న వృద్ధులు,వయో వృద్ధుల పట్ల సాభూతితో వారు సంతోషముగా కాలక్షేపము చేయుటకు శ్రీ ఆనంద స్వామి ( సీఈఓ, భువనేశ్వరి ప్రాపర్టీస్) ఏంతో దయతో మా ఓల్డ్ ఏజ్ హెూమ్,వనస్థలిపురం నందలి వృద్ధుల కొరకు 65" డిజిటల్ టెలివిజన్ ను బహుకరించినారు. టీవీ లోని ప్రోగ్రామ్స్ చూస్తూ ఏంతో సంతోషంగా కాలం గడుపుతున్న వృద్ధులు, తాము ఆనందముగా వుండటం కొరకు విలువైన బహుమతిని అంద జేసిన,శ్రీ ఆర్ ఆనంద స్వామి కి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యా. ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ తమ శుభాశీస్సులు తెలియాజె సినారు. వారు ప్రారంభించిన భువనేశ్వరి ప్రాపర్టీస్ ప్రాజెక్టు డెవలప్మెంట్ సి ఈ ఓ శ్రీ ఆర్ ఆనంద స్వామి మరియు డైరెక్టర్ ప్రణీత్ వారి ప్రయత్నాలు ఫలించి, వారు ఆశించిన విధముగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము

# శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద, నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ





**శామీర్‌పేట, సెప్టెంబర్ 10 (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో భాగంగా శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు పరిశీలించారు. ఏర్పాట్లును పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్, మేడ్చల్ జోన్ డిసిపి ఎన్. కోటిరెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసిపి కె. రాములు, శామీర్‌పేట సీఐ ఎస్.శ్రీనాథ్, పలు శాఖల అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం వినాయకుని మండపంలో ఆంజనేయ స్వామికి 3116 అప్పలతో మాలాలంకరణ

## హనుమాన్ చాలీసా పారాయణం

**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వరుని నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజైన మంగళవారం వర్తక సంఘం కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజులక్ష్మి ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళా భక్తులతో 3,116 అప్పలతో ఆంజనేయ స్వామి కి మాలాలంకరణ, నైవేద్య ప్రసాదంతో వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 1008 తమల పాకులతో సహస్త్ర అర్చన నిర్వహించారు. ఈ పూజలకు కావలసిన ఏర్పాట్లన్ని ఉత్సవ కమిటీ సెక్రటరీలు బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, వాచ్మెన్ రాజు పర్యవేక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

## కార్పొరేటర్ చెరుకు పల్లి తారా చంద్రారెడ్డి





**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ ట్రస్ట్ వారి సహాయ సహకారాలతో రు.3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మండల పరిషద్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మండల పరిషద్ ప్రభుత్వ పాఠశాల ను ప్రారంభించిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,బీరప్ప,బాలమల్లేష్,ఎశ్వంత్,మహేష్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మా రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి







**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామానికి చేరుకొని, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మా రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న లక్ష్మారెడ్డి కి ధైర్యం చెప్పి ఓదార్చారు. శ్వేతారెడ్డి కి నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సురేందర్, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రజిని, ఇంతియాజ్, ఇతర నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

# పెత్తందారీ వ్యవస్థను ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)-** సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భూమి నాది, పంట నాది... మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ .పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనునిత్యం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్,ఇబ్రహీం, శ్రీనివాస్, వెంకటేష్, చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, నవీన్, శ్రీ మడేల ప్రజా రజక సేవా సంఘం అధ్యక్షులు చంద్రం, ప్రధాన కార్యదర్శి మణికొండ శంకర్, సంఘం సభ్యులు అంజయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు సమగ్రమైన వేదికను అందించడమే లక్ష్యం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** అధ్యాపకులకు సమగ్రమైన వేదికను అందించడమే లక్ష్యంగా అకాడమీ సమావేశం 15 16 తేదీల్లో జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఎస్ ఐ ఓ సంస్థ అధ్యక్షుడు అబ్దుల్ ఆఫీస్ చెప్పారు మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాడమిక్ సమావేశం మైనార్టీలు కూటములు చరిత్ర పరస్పర చర్యలను చట్టం హింస మొదలైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు అబ్దుల్ సలాం షాకీర్ మాట్లాడుతూ ఈవెంట్ సమాజానికి ఒక ముఖ్యమైన సందేశంగా నిలుస్తుందని ఆయన తెలిపారు మైనారిటీ అంశాలపై జాతీయ అంతర్జాతీయ విద్యావేత్తలతో చర్చించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఆఫీస్, అబ్దుల్ సల్మాన్, ముజాబ్ హైదర్ కురేసి, తదితరులు పాల్గొని ప్రసంగించారు






# వెన్నెల గడ్డం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెలగడ్డ లో దూర్వాసన,గుర్రపు డెక్క రోడ్డు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికు గెలుపులు తెలియజేయడంతో అక్కడికి వెళ్లి స్థానికులతో కలిసి పర్యటించి స్థానికులను సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,బీరప్ప,బాల మల్లేష్,ఎశ్వంత్,మహేష్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు వీల్ చైర్స్ అందజేత

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ప్రతిభావంతుల హక్కులు - పారా క్రీడాకారులకు ప్రోత్సాహం' లక్ష్యంగా అంతర ఫౌండేషన్ చైర్మన్ కందాడి జ్యోత్స్న శివ రెడ్డి అంతర ఫౌండేషన్ ద్వారా ఎస్ఎఫ్ఐ గ్రౌండ్ గ్రౌండ్ మాసాబ్ ట్యాంక్ వద్ద బిడిసి దివ్యాంగ్ వీల్ చైర్ ఆల్ పారా క్రికెట్ అసోసియేషన్‌కు 20,000 రూపాయలను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమం లో వీల్ చైర్ క్రికెట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీధర్ రాయల , వీల్ చైర్ క్రికెట్ తెలంగాణ రాష్ట్ర కెప్టెన్ సముయుద్దీన్ తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన్న క్రీడాకారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,

### రు.3కోట్లతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టీ కె. రఘురామన్ గార్ల సహాయ సహకారాలతో దాదాపు 3.00 కోట్ల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తును నిర్మించడంలో గురువులు, పాఠశాలలో సదుపాయాలు ఎంతో ముఖ్యమని. పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చినప్పుడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చంద్ర, పాఠశాల హెడ్ మాస్టర్ శిరీష, ఎంఆర్ పి రమేష్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నరేందర్ రెడ్డి, నర్సింహా, బీరప్ప, యేసు, బాల మల్లేష్, సిద్ధిక్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.












# నేరాల నియంత్రణ, సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (నవభూమి-** చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన 32 కెమెరాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, నేరాల వేగవంత దర్యాప్తులో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో శ్రీనివాస్ నగర్ సేఫ్ కాలనీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్సై ఆంజనేయులు, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నాయకులు, మక్సూద్ అలీ, కెపి.వెంకటేష్ గౌడ్, బస్వరాజ్, ప్రకాష్, శేఖర్ రావ్, వహీద్, ప్రభాకర్గుప్త,షౌకత్,డాక్టర్బి.ఆర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావ్, సభ్యులు శంకర్, నాగబాబు, శ్రీహరి, రమణయ్య, గోపాల్, ప్రదీప్, గోపి, పండరి బాబు, ఎం.రఘు, కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, విజయలక్ష్మి, స్వర్ణలత రెడ్డి, జ్యోతి ప్రభ, జ్యోతి, శాంత, శోభ, నిర్మలమ్మ, మౌనిక, కుమారి, యాదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.











# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)-** సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టీ కె. రఘురామన్ గార్ల సహాయ సహకారాలతో దాదాపు 6.00 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాలను అభివృద్ధి పరిచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే మా కృషికి మంచి ఫలితం దక్కినట్టవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చంద్ర, పాఠశాల హెడ్ మాస్టర్ యదగిరి, ఎంఆర్ పి రమేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు శివాజీ, రాజ్ కుమార్, కట్టు అశోక్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీ నారాయణ, తారా సింగ్, నరేందర్, తిరుపతి, విజయ్, ఇస్మాయిల్, శ్యామల, దేవి, మంగ తదితరులు పాల్గొన్నారు.













# మహారాష్ట్రలోని అమరావతి జిల్లా లోక్ సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏఐసీసీ పరిశీలకురాలిగా ప్రధాన కార్యదరి డా. కోటా నీలిమ నియామకం





Phone (O) : 011-23019320
011-23019080
E-mail : kcvenugopal.org@gmail.com
kcvenugopal.in@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

7th September, 2024

Dear Ms. Neelima ji,

I am pleased to inform that you are appointed as AICC Observer for the assembly constituencies in Amravati Lok Sabha constituency for the ensuing Assembly Elections in Maharashtra.

I believe that you will contribute to the best of your abilities and the party will be benefited from your experience and commitment. It is requested that you may kindly get in touch with AICC General Secretary I/c Maharashtra and President Maharashtra PCC at the earliest.

With regards,

Yours sincerely,

(K C Venugopal)

Ms. Kota Neelima
Telangana

**ఖైరతాబాద్ సెప్టెంబరు 10 (నవభూమి ప్రతినిధి),** మహారాష్ట్రలోని అమరావతి జిల్లా లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏఐసీసీ పరిశీలకురాలిగా డా. కోటా నీలిమ, నియమితులయ్యారు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషించిన డా. కోటా నీలిమ యొక్క నిబద్ధత మరియు కృషి ఆధారంగా, ఏఐసీసీ ఆమెను మహారాష్ట్రలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పరిశీలకురాలిగా నియమించింది. ఏఐసీసీ ఆమె తన అత్యుత్తమ సామర్థ్యాలతో సహకరించగలరని విశ్వసిస్తుంది. ఆమె అనుభవం మరియు నిబద్ధతతో పార్టీ అభ్యర్థిని విజయం వైపు నడిపిస్తారని, వెంటనే మహారాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిని సంప్రదించాలని ఆదేశాలు జారీ చేసింది.

# రవీంద్రభారతిలో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమం





**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** రవీంద్రభారతిలో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమం. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు.





# వినాయ నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** వినాయ నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు. వినాయ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని సుతారి, శామీర్ పేట్, మేడ్చల్ పెద్ద చెరువులలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ... ఏర్పాట్లు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులలో లోతు ఎంతవరకు ఉందని, ఎన్ని క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారని అడిగి, అవసరమైతే అదనపు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి చెరువుల దగ్గర తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టరు తెలిపారు. అదేవిధంగా గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలు ఎంత మంది వస్తారనే అంచనాతో సరిపడా మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు ఒకే చోట నిలిచిపోకుండా దగ్గరగా ఉన్న చెరువులకు మళ్లించాలని కలెక్టరు సూచించారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని కలెక్టరు ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమీషనర్ స్వామి, మేడ్చల్ తహసీల్దారు సునీల్, ఇరిగేషన్ ఈఈ సునిత, ఏసిపి వెంకటరెడ్డి, ఎంపిడిఓలు వసంత లక్ష్మి, మమతాబాయి, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







